ఆపూట గోపాలం మనసు మనసులో లేదు.

ఉదయాన లేస్తూనే తండ్రి చెప్పిన విషయం అతని గుండెల్లో అలా రాయపడవేసింది.

"ఒరే గోపీ! రేషముగింజలు తేవాలిరా" అంటున్నది తల్లి.

"ఇవాళ నా దగ్గర పైకం లేదు. రేపు చూద్దాం" అంటున్నాడు తండ్రి...

అయితే ఏమిటీ గతి? ఇదే ప్రశ్న అందరినీ కలవరపరచింది. అప్పు కూడా పుట్టే





302

దిక్కు లేదనుకుంటున్నది తల్లి. ఇవాళకు యెలా గడిచినా, యికముందు నుంచైనా ఈ బాధ తప్పుతుందిగదా అని కొడుకుమీద ఆశ పెట్టుకుంటున్నాడు తండ్రి. తండ్రి చెప్పినట్లు చెయ్యక తప్పదనిపిస్తోంది గోపాలానికి.

వాకిట్లో బక్కచిక్కిన గుఱ్ఱం ఆకలిబాధ సూచిస్తూ కాబోలు సకిలించింది.

తండ్రి చిరిగిన చొక్కా తొడుక్కొని, వెళ్ళిపోతున్నాడు.

వీధి మూలనుంచి పంతులువారు బళ్ళోకి వచ్చినట్లు ప్రార్థనపద్యం తెలియజేస్తోంది. తానక్కడ లేకపోయినా గోపాలం మనసులో పద్యం చదువుకున్నాడు. అప్పుడే పంతులుగారు నిన్నటి పాఠాలు అప్పజెప్పుకుంటున్నారు. అందరూ తప్పు చెపుతున్నారు. తానుంటే సరిగా చెప్పేవాడు. అతని నోరు పాఠం అప్పజెప్పేస్తోంది.

''అక్కఱకు రాని చుట్టము,
మ్రొక్కిన వర మీని వేల్పు, మోహరమునదా
నెక్కిన బారని గుఱ్ఱము,''
గ్రక్కున విడువంగవలయు గదరా సుమతీ!''

అతనింకా పద్యం పూర్తి చెయ్యలేదు. ఈ మూలనుంచి గొల్లుమని ఏడుపు వినవచ్చింది. ఏమిటా అని గోపాలం బయటికి వచ్చాడు. మిద్దెయింటి షావుకారు భార్య వాళ్ళ బుచ్చిరామ వేణుగోపాలకృష్ణయ్యను బళ్ళోకి పంపిస్తోంది. అతగాడు ''నేనుపోనే'' అని అరుస్తున్నాడు కన్నీళ్ళతో బట్టలు తడుపుకుంటూ.

స్టేషను దగ్గర బళ్ళస్టాండులో బండిదగ్గర నిలబడి వున్నాడు తండ్రి గోపాలం వెళ్ళేప్పటికి. అప్పుడే రైలు వచ్చినట్లుంది. జనం గుంపులు గుంపులుగా దిగుతున్నారు. గోపాలం ఇంకా తండ్రిని సమీపించనే లేదు. కాని తండ్రిముఖం చూడలేకపోయాడు గోపాలం. అంతవరకూ బాడుగ దొరకలేదు కాబోలు. డీలాపడి ఉన్నాడు. తండ్రి.

ఎవరోగాని ముగ్గురు పెద్దలు ఆరు పెట్టెలు స్వయంగా మోసుకొని వచ్చి ''బండి కట్టావా?'' అన్నారు.

''ఆ! బాబా!''

''కొత్తపేట కేం ఇవ్వమంటావ్?''

''తమ చిత్తం బాబయ్యా!''

''మూడణాలు ఇస్తాం''


''ఆరుమైళ్ళుంది. గడ్డురోజులు. తమ దయ''

''నీ ఇష్టమైతేనే కట్టు!

మారుమాట అనకుండా సామాను సర్ది ''ఎక్కండి బాబయ్యా!'' అన్నాడు. తండ్రి గుఱ్ఱాన్ని చూస్తున్న గోపాలంకళ్ళల్లో నీళ్ళు తిరిగాయి.

అంతలో తండ్రిని సమీపించి ''బాబా!'' అన్నాడు గోపాలం.

''వచ్చావ్! గోపీ! రా! ఎక్కు! ఈ బాడుగ దింపి పోదాం''



''నే నడిచే వస్తాను'' అంటున్న గోపాలం మాటలు వినిపించుకోకుండానే బండిలో ఒక అసామీ ''ఇంకా ఎంతమందిని ఎక్కిస్తావు? అసలే చచ్చుగుఱ్ఱం! పోనీ!'' అన్నాడు.

లాగలేక లాగలేక గుఱ్ఱం లాగుతోంది.

చూడలేం చూడలేక గోపాలం చూస్తున్నాడు.

''నేనిప్పుడే వీరిని దింపివస్తాను. నువ్వు ఇక్కడే ఉండు'' అన్న తండ్రి మాటలు గోపాలానికి వినపడలేదు. గోపాలం అల్లా నడుస్తూనే వున్నాడు.

* *

అప్పటికి తొమ్మిది గంటలైందేమో! ఎండ ఎక్కే పొద్దు. ఇంట్లో గింజలు లేక తల్లి గంజికూడా కాచి ఇవ్వలేదు. ప్రాణం శోషవస్తోంది. గోపాలం ఇక నడవలేకపోయాడు. దారిప్రక్కన ఒక చెట్టు ఉంటే దానిక్రింద చతికిలబడ్డాడు.

ఎండలోనుండి నీడలోకి కొత్తగా రావడంతో అతనికి కాసేపు ఏమీ కనిపించ లేదు. ఆ పసిమనస్సుకు భవిష్యత్ వూహలు ఏమీలేవుకాని అదీ అల్లా అయోమయంగానే ఉన్నది.

కూర్చుని కూర్చుని విసిగెత్తి గోపాలం నడుం వాల్చాడు. కన్ను మూశాడు. వివశమైన శరీరానికి నిద్రవచ్చింది.

గోపాలం పాఠాన్ని గడగడా అప్పజెప్పాడు. చురుకుగా లెక్కలు చేశాడు. బళ్ళో మాస్టారు గోపాలంతో అన్నారు: ''అబ్బాయ్! నీకు బాగా చదువు వస్తుంది. నువ్వు పెద్దబళ్ళో చేరి చదువుకో!'' గోపాలానికి పట్టరాని సంతోషం అయింది. నాన్నను అడుగుదామని పరుగెత్తుకు ఇంటికి వెళ్ళాడు. వాకిట్లోనుంచే ''నాన్నా!'' అని కేకవేశాడు.

గోపాలానికి మెలకువ వచ్చింది. అతడు కూర్చునే ''నాన్నా!'' అంటున్నాడు.

ఎదురుగా బండి ఆగింది. గోపాలం తండ్రి కొడుకును చూచి ఆశ్చర్యపడ్డాడు. అతని తండ్రి ప్రేవు జవజవలాడింది. తిండిలేక కన్నకొడుకు కూర్చుని నిద్రపోతూ సంధిమాటలు అంటున్నాడు.

''గోపీ!'' అన్నాడు తండ్రి.

''నాన్నా!'' అన్నాడు తండ్రి.

''నాన్నా!'' అన్నాడు గోపాలం.

''ఇక్కడ కూర్చున్నావేం? ఇందాకా ఎందుకు వచ్చావ్! రా పోదాం. అయ్యగారి దగ్గరకు'' అన్నాడు తండ్రి.

గోపాలం లేచి బండి ఎక్కాడు.

బండి పెద్దబజారు దాటింది. అప్పుడు పదిన్నర కావస్తోంది.

''ఎక్కడికి నాన్నా, మనం వెళ్ళేది?'' అన్నాడు గోపాలం.


''ఇక్కడికే!'' అంటూ బండి ఆపాడు తండ్రి.

బండిలోనుంచే గోపాలం నాలుగుప్రక్కలా చూచాడు. అదే పెద్దబడి. అతనికి ఆశ్చర్యం వేసింది. బళ్ళో పంతులుగారు తనతో నిద్రలో అన్న మాటలు జ్ఞాపకం వచ్చాయి.

''నాన్న ఎంత మంచివాడు!'' అనుకున్నాడు గోపాలం.

గంజి తాగని నిస్సత్తువ అతని కప్పుడేమీ తెలియలేదు.





కవి, కథారచయిత, వ్యాసకర్త, వివిధ పరిస్థితులు, వయోభేదాలు, అంతస్తుల తేడాలు, సంస్కారంలోని హెచ్చుతగ్గులు ఉత్పన్నం చేసే సమస్యలనీ, పిల్లల మనస్తత్వాలనీ, మనోభీష్టాలనీ ఆకళింపు చేసుకొని జమదగ్నిగారు మనోజ్ఞమైన కథలనేకం వ్రాశారు. వీరి కథలు చదువుతున్నప్పుడు తెలుగుదేశంలో తెలుగు ప్రజల మధ్య సంచరిస్తూ, మనకి తెలిసిన వ్యక్తుల్ని గురించి మరికొన్ని కొత్త విషయాలు తెలుసుకొంటున్నట్టుగా అనుభూతి పొందుతాము. క్రమశిక్షణతో జనపదాలతో పరవరసాగిపోయే వాక్యాలతో వీరి శైలి ముచ్చట గొల్పుతుంది.

రచనలు: చిలకా... గోరింకా, మరపురాని అపూరూ, ప్రతిఫలం, గొల్ల హంపన్న, అన్నదమ్ములు (కథల సంపుటాలు)



అమ్మాయి నాన్న నిన్ను బెదిరించాడట, ఏమని అడిగాడు కృష్ణ శ్రీనుని.

పెళ్ళి చేసుకోమ్మని తక్కువన చెప్పాడు. శ్రీను.

కట్టు శ్రీ. గిద్దలూర్,

హెడ్మాష్టరు గది గుమ్మం దగ్గర కొడుకుతో నుంచొని ఉన్నాడు తండ్రి.

ఒక్కసారి బడి అంతా చూచి అప్పుడే హెడ్మాష్టరు వస్తున్నాడు.

ఆయన తంపాగ, కోటు తీవి చూచి ఎంత గొప్పవాడో అనుకున్నాడు గోపాలం. అతనికి బళ్ళో చేర్పించడానికే తండ్రి తన్ను అక్కడకు తీసుకు వచ్చాడన్న ఊహ పొటుకుపోయింది. ముఖం కళ కళ లాడిపోతోంది.

"పెదెరా మీ అబ్బాయి!" అన్నాడు హెడ్మాష్టరు అతని ముఖంలో తెలివి తేటలు గమనిస్తూ.

"చిత్తం బాబయ్యా! తమ దయ"

"సరే! ఇవ్వాళ్టినుంచే చేరమను"

అయ్యగారికి దణ్ణం పెట్టుమని తండ్రి సైగ చేశాడు. గోపాలం పెట్టాడు.

హెడ్మాష్టరు గదిలోకి వెళ్ళిపోయాడు.

"నువ్వు ఇక్కడే ఉండు. వారేంపని చెప్తే అది చెయ్యి. ఒంటిగంటకు బడి విడిచిపెడ్తారు. అప్పుడు వన్నానికిరా! జాగ్రత్తగా మసులుకో!" అని తండ్రి హెచ్చరించి వెళ్ళిపోయాడు.

గోపాలానికి అంతా అయోమయంగా ఉంది. అక్కడే నిలబడి ఉన్నాడు. ఏం చెయ్యాలో తెలియక.

గదుల్లో పిల్లలకు మాష్టరు పశ్నకొడుకుతూ పాఠాలు చెప్పుతున్నారు.

గోపాలం రోజూ హెడ్మాష్టరు ఇంటిదగ్గరే పడుకుంటాడు. రాత్రి పదిగంటలకు. ఉదయాన లేచింది మొదలు నీళ్ళు తోడడం, గుడ్డలుతకడం, బజారుకి పోయి సరుకులు తేవడం, ఇంటికి పోయి గంజితాగి మళ్ళీ అయ్యగారింటికి అరగంటలో రావడం, ఆ పిమ్మట అయ్యగారి సైకిలు వసారాలోనుంచి దింపి పందిరిగుంజ కానించి వారికంటే ముందు బడికి పరుగెత్తుకు రావడం... ఇవన్నీ అతనికి నిత్యకృత్యాలయిపోయాయి. పదమూడేళ్ళు నిండని అతనికి ఈ పని చాలా భారమే అయినా ఒకే ఒక ఆశతో ఈ రెండు నెలలబట్టీ చెయ్యగలుగుతున్నాడు... గోపాలం.

ఇంత కష్టాన్నీ అతని కర్తవ్యంలో ఒక్కపని వల్లమాత్రం అతడు మరచిపో గలిగేవాడు. అది గంటలు కొట్టడం.

తొమ్మిదిమ్మప్పావుకు మొదటిగంట కొట్టేవాడు. ఆ గంట మోగుతున్నంతసేపూ అయ్యగారి ఇంటి పనిభారంలో అణగిపోయిన తనలోని విశక్తి విద్రిమేలుకుంటున్నట్లు ఉత్సాహం పొందేవాడు గోపాలం. కాసేపు ఉంటే వందలకొద్దీ తన యీడు కుఱ్ఱవాళ్ళు, తనకంటే చిన్నవాళ్ళూ పెద్దవాళ్ళూ గూడా చదువుకోవడానికి వస్తారు. తాను మూడో గంట కొట్టందే ఏ పంతులూ పాఠం చెప్పడానికి వెళ్ళడు. ఇంతమంది కుఱ్ఱవాళ్ళను చదువుకోనిస్తున్నది తానే తనకుగూడా చదువుకునేందుకు అవకాశం ఉంటే...

అంతలో హెడ్మాష్టరు రావే వచ్చేవాడు. వారిం చెవి ఇచ్చి తలుపులు తీసి ఊడవమనేవాడు. ఖూజాతో మంచినీళ్ళు పట్టుకురమ్మనేవాడు. ఏవేవో కాయితాలు ఇచ్చి అన్నిగదులకూ పోయి మాష్టర్లకు చూపించి రమ్మనేవాడు. ఒక గదిలో లెక్కలు వినపడేవి! మరొక గదిలో పద్యాలు వినపడేవి! ఇంకొక గదిలో ఎవరో పంతులు కథలు చెప్పుతూ ఉండేవాడు. గోపాలం ఒక్కొక్కచోట అవి వింటూ అట్లాగే ఉండిపోయేవాడు. రావడం ఆలస్యమయిపోయేది. హెడ్మాష్టరు "వెధవా! షికార్లుకొడుతున్నావా? ఇంతసేపేమిటి? డొక్క చీరేస్తాను" అనేవాడు. గోపాలం కళ్ళనీళ్ళు పెట్టుకొనేవాడు.

"ఏడుపుగొట్టు వెధవా! అవతలికిపోయి ఏడు" అనేవాడు హెడ్మాష్టరు.

ఇంటిదగ్గర తల్లీ, తండ్రి మాత్రం కొంత సంతోషపడేవారు. గోపాల్ని మెచ్చుకునేవారు ఇరుగు పొరుగువారితో చెప్పుకుని, చిన్నవాడైనా బుద్ధిగా పనిచేస్తూ ఉండబట్టే తమకు అన్నానికి యిబ్బంది తప్పిందని. రోజూ రెండుమార్లు ఇంటికి అన్నానికి వెళ్ళే ఆ అరఘడియ కాలంలోనూ అప్పుడప్పుడు ఈ ముక్కలు అతని చెవిని గూడా పడేవి. ఆ మాటా నిజమే! ఇప్పుడు తానుగూడా తిండి ముఖం అనుభవిస్తున్నాడు. ఉద్యోగం చేస్తున్నాడని తల్లి కష్టపడి చేత్తోకుట్టిన మంచి చొక్కాలు రెండు ఏ రోజు కారోజు ఉతికి యిచ్చేది. తమకు ఉన్నా లేకపోయినా వండిన భాగం ముందు తనకే పెట్టేవాళ్ళు తల్లీ, తండ్రిని.

గోపాలానికి ఏడవాలో, సంతోషించాలో ఏమీ తెలిసేది కాదు.

*　　　*　　　**


ఆ రోజు ఆదివారం. బడిలేదు. కాని గోపాలానికి సెలవులేదు. అతని కారోజే పని ఎక్కువ.

హెడ్మాష్టరు ప్రకారం ఇప్పటినుంచే గోపాలం వసారాలో కూర్చుని ఉన్నాడు. ఆయన శరీరంతో గుంజకానుకొని కునికిపాట్లు పడుతున్నాడు.


# పెళ్ళి పల్లకి

కమ్మవారు వివాహ సంబంధములకు సంప్రదించండి.... మీరు ఏ వృత్తిలో వున్నా విదేశాలలో స్థిరపడినా మీ స్తోమతకు తగు వధూవరులకు మమ్మల్ని సంప్రదించండి. వివాహము చేయుటకు ఇంకా సమయము ఉన్నప్పటికీ మీ వివరాలతో ముందుగా రిజిష్టరు చేయించండి. వివరాలు మావద్ద రహస్యముగా ఉంచబడును. ప్రవాసాంధ్రులకు ప్రత్యేక సదుపాయము కలదు.

SAPTHAPADI INFORMATION BUREAU
VANI NILAYAM, 5-36,
BESIDE BUS DEPOT,
DILSHUKNAGAR,
HYDERABAD - 500 660.




## ప్రేమ

" నా జీవితంలో ప్రేమించిన అమ్మాయిని పెళ్ళి చేసుకున్నారోయ్" హేపీగా చెప్పాడు శివరావ్.

"రియలీ! కంగ్రాట్యులేషన్స్ రోయ్" అన్నాడు జయరావ్.

"అయితే ఆవిడను ప్రేమించింది నేను కాదు నా అగనెస్ట్ పార్టీ సుబ్బారావ్."

డాక్టర్ వేసారపు మాధవయ్య,
పుత్తూరు



## పుణ్యం

విలేఖరి ప్రశ్నించాడు.

"డాక్టర్‌గారూ మీరు ఆపరేషన్ థియేటర్‌కి వెళ్ళేముందు మరోగదిలోకి వెళుతారు ఎందుకండి? అదేమైనా పూజ రూమా?"

"కాదండి... ఆ గదిలోని టేప్‌రికార్డ్‌కి కేసెట్స్ తగిలించుకొని వెళతాను"

విలేఖరి ఆశ్చర్యపోతూ.

"అంటే మీరు పాటలు వింటూ ఆపరేషన్ చేస్తారా?"

"అబ్బే అదేం లేదండి ఆ పేషంట్ ఎటూపోయే వాడేకదా! పోయేముందు భక్తిగీతాలైనా వినిపించి పుణ్యం కట్టుకుందామని!!"

డాక్టర్ వేసారపు మాధవయ్య,
పుత్తూరు

అయ్యగారు అప్పుడే భోజనంచేసి త్రేనుస్తూ వసారాలోకి వచ్చారు. పడకకుర్చీ పిలుస్తున్నా వినిపించుకోకుండా గోపాలాన్ని కేకలు వేశారు.

గోపాలం ఉలిక్కిపడి లేచి నిలబడ్డాడు.

"ఏం పనిలేక కొట్టుకుంటున్నట్లున్నావే! అమ్మగారిని అడిగి డబ్బులు తీసుకుపోయి తమలపాకులు పట్టుకురా!" అన్నారు.

గోపాలం తలవంచుకొని వెళ్ళిపోయాడు.

అతను తిరిగి వచ్చేటప్పటికి అయ్యగారు ఆరేళ్ళ చిన్న అయ్యగారిని పొట్టమీద కూర్చోబెట్టుకొని పద్యాలు చెప్పుతున్నారు.

గోపాలం మరచిపోలేదు చదువుకున్న చదువు. ఆ పద్యాలు చెవిని పడటంతోటే, ఎండలో బజారుకు వెళ్ళివచ్చిన కష్టం అంతా మరచిపోయి, మనసులో అనుకుంటూ లోపలికెళ్ళి అమ్మగారికి ఆకులు యిచ్చి, బయట వసారాలో గుంజకానుకుని నుంచున్నాడు.

అయ్యగారు తాంబూలం వేసుకుంటున్నారు. చిన్నయ్యగారు పద్యాలు అప్పజెప్పుతున్నారు. అమ్మగారు పక్కనే వింటుని కొడుకు తెలివి తేటలకు సంతోషిస్తున్నారు.

చాలా చక్కని సమయం. ఆగబుద్ధిపేయలేదు. అడుగుదామన్న ఆతురత హెచ్చిపోయింది.

"బాబూ!" అన్నాడు మెల్లగా.

"వెళ్ళి భోంచేసి త్వరగా రా" అన్నారు అయ్యగారు విసుక్కుంటూ.

గోపాలం కదల్లేదు. అట్లాగే చేతులు నలుపుకుంటూ నిలబడ్డాడు.

అయ్యగారు చిన్నయ్యగారితో ఆడుకుంటున్నారు.

గోపాలం మళ్ళీ "బాబూ!" అన్నాడు.

"వెళ్ళమన్నాను గదరా!"

"అదిగాదు బాబూ! ఒక్క మనవి."

"మీ అయ్య అడిగిందేనా? తర్వాత మాద్దాంలే." అయ్యగారు ఉత్సాహంతో ఉండబట్టి ఆ మాత్రం మంచిమాటైనా వచ్చింది. మొదట్లో తొడిగిన పాతగుడ్డ ఇవ్వడానికి. ఇవాళ ఈ మాత్రం సుముఖంగా ఉన్నారుకదా అని గోపాలానికి ధైర్యం వచ్చింది.

"కాదండి బాబయ్యా."

"ఏమిటిరా మరి?"

"నాకుగూడా చదువుకోవాలని ఉంది బాబయ్యా."

"నీకు చదువేమిటిరోయ్? ఏమైనా మతిపోయిందా?"

ఓ అంటే నా రాని అమ్మగారి దగ్గరినుండి తొక్కుపల్కులు పల్కుతున్న చిన్నయ్యగారి వరకు ముగ్గురూ విరగబడి నవ్వారు.

గోపాలానికి ఏమనాలో తెలియలేదు. ఏం, తానెందుకు చదువుకోగూడదు? తనకంటే చిన్నవాడు చిన్నయ్యగారు చదువుకుంటూంటే, అంతమంది బళ్ళోకి వస్తూ ఉంటే, ఒక్క తానుమాత్రం ఏం పాపం జేసుకున్నాడు?

చిన్నయ్యగారు పద్యం చెప్పుతున్నారు. "అక్కరకు రాని చుత్తము" అంటూ. గోపాలం తన్ను తాను ఆపుకోలేకపోయాడు.

"అక్కరకు రానిచుట్టము" పద్యము పూర్తిగా అప్పజెప్పాడు స్వచ్ఛంగ.

పెద్దయ్యగారు నిర్ఘాంతపోయి చూచాడు గోపాలంవంక.

గోపాలం చేతులు నలుపుకొంటూ 'నేనప్పుడు చదువుకుంటున్న వాణ్ణేనండి! మా అయ్య చదువు మాన్పించి, ఇల్లు నెట్టలేక ఈ పనిలో పెట్టాడు. తమ దయ ఉండే మీ పేరు చెప్పుకుని చదువుకుంటాను" అన్నాడు గోపాలం.

పెద్దయ్యగారు పడకకుర్చీలోంచి కష్టపడిలేచి "ఏడిశావు లేవోయ్! చదువుట, చదువు; చెప్పినపని చెయ్యలేక చతికిలబడుతున్నావు! చదువొక్కటే తక్కువైంది నీకు. చదువుకునే యోగ్యతే ఉంటే ఈ కర్మ మేమిటి? పో పో! భోంచేసిరా! బళ్ళోకి వెళ్ళాలి!" అన్నారు మండిపడుతూ.

గోపాలానికి కళ్ళనీళ్ళు గిర్రున తిరిగాయి. అలాగే తలవంచుకొని నట్టెండలో ఇంటిదారి పట్టాడు. తన కర్మ ఏమిటో తనకే బోధపడక మనసులో బాధపడుతూ!

'బళ్ళోకి వెళ్ళాలి! బళ్ళోకి వెళ్ళాలి!" అవే మాటలు అతని చెవుల్లో గింగురు మంటున్నాయి దారిపొడుగునా!

ఇప్పటికీ పాపం గోపాలం బళ్ళోకి వెళ్తూనే ఉన్నాడు. గంటలు కొడ్తూనే ఉన్నాడు.






తెల్ల మచ్చల చికిత్స

సంవత్సరముల తరబడి పరిశోధించి పరిశ్రమించి తెల్ల మచ్చల చికిత్స కొరకు అద్వితీయమైన మందును కనుక్కొనడమైనది. ఇది చాలా చురుకైన మందు, చికిత్స మొదలు పెట్టిన వెంటనే మచ్చల యొక్క రంగులో మార్పు కని పించును తెల్ల మచ్చల కారణభూతములైన రోగక్రిములను నివారించి. శరీరపు రంగులో కలిపి వేయును. ఒక వేళ మీరు అన్నిచోట్ల, చికిత్సపొంది నిరాశ నిస్పృహ చెందినవారైతే ఒక సారి మా మందును పరీక్షించి చూడవలెను. ఎక్కడ ఉన్నవి. వాటి రంగు, వాటి పరిమాణము మరియు పూర్తి వివరములు వ్రాసి సలహా లేదా చికిత్స కొరకు వ్రాయుండి.

SHYAM AYURVED BHAVAN ( P. S ) P. O. KATRI SARAI (GAYA)